# జిల్లా విద్యాశాఖాధికారి వారి కార్యావర్తనములు పార్వతీపురం మన్యం జిల్లా

ప్రస్తుతం : శ్రీ బి రాజ కుమార్, ఏమ్.ఎస్. సి., బి. యిడి

Rc. No. 01 / B2 / 2025 తేదీ: 4 / 10 / 2025

**విషయం:** పాఠశాల విద్య — ఆరోగ్యం & భద్రత — అన్ని పాఠశాలలు మరియు వసతి గృహాలలో శుభ్రత, పరిశుభ్రత మార్గదర్శకాలు — ఆదేశాలు జారీ — గురించి.

**సూచన:** కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్, పార్వతీపురం మన్యం జిల్లా వారి సూచనలు .

విద్యార్థులు మరియు సిబ్బందికి ఆరోగ్యకరమైన, సురక్షితమైన, శుభ్రమైన వాతావరణం కల్పించుట దృష్ట్యా, ప్రభుత్వ ఆదేశాల మేరకు, పార్వతీపురం మన్యం జిల్లాలోని అందరు ఉప విద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు/ప్రిన్సిపాళ్లు, వసతి గృహ వార్డెన్లు క్రింది సూచనలను ఖచ్చితంగా అమలు చేయవలెను.

మార్గదర్శకాలు:

1. **దినసరి శుభ్రత & శానిటైజేషన్:**
    - తరగతి గదులు, మరుగుదొడ్లు, వసతి గృహాలు, ప్రాంగణం మొదలైనవి ప్రతిరోజు రెండు సార్లు (ఉదయం పాఠశాల ప్రారంభానికి ముందు మరియు పాఠశాల ముగిసిన తర్వాత) శుభ్రపరచి శానిటైజ్ చేయాలి.
    - ఫెనైల్, సోడియం హైపోక్లోరైట్ లేదా సమానమైన సురక్షిత శుభ్రపరిచే ద్రావకాలు వాడాలి.
    - ఫోర్సు వాటర్ తో తరగతి గదులు, వసతి గృహాలు డీప్ క్లీనింగ్ చేపించాలి.
2. **మరుగుదొడ్లు & త్రాగునీరు:**
    - మరుగుదొడ్లు తప్పనిసరిగా ప్రతిరోజు శుభ్రపరచాలి.
    - అన్ని వసతి గృహాలలో అనారోగ్యంతో ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేక మరుగుదొడ్లు కేటాయించి ప్రతి రెండు గంటలకు శుభ్రపరచి శానిటైజ్ చేయాలి.
    - శుద్ధి చేసిన త్రాగు నీరు అందుబాటులో ఉంచాలి. నీటి ట్యాంకులు కనీసం పదిహేను రోజులకు ఒకసారి శుభ్రపరచాలి.
3. **చేతులు కడుక్కునే సౌకర్యం:**
    - విద్యార్థులు మరియు సిబ్బందికి సబ్బుతో చేతులు కడుక్కునే సౌకర్యం ఉండాలి.
    - మధ్యాహ్న భోజనం ముందు మరియు మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత విద్యార్థులు తప్పనిసరిగా చేతులు కడగాలి.
4. **వ్యర్థాల నిర్వహణ:**
    - ప్రతి తరగతి గదిలో, వసతి గృహ డార్మిటరీల్లో మరియు సాధారణ ప్రదేశాలలో చెత్త బుట్టలు ఉంచాలి.
    - చెత్తను ప్రతిరోజు సురక్షితంగా తొలగించాలి.

5. **వ్యక్తిగత పరిశుభ్రత & అవగాహన:**

- విద్యార్థులకు చేతుల పరిశుభ్రత, దంత సంరక్షణ, బాలికల మాసిక పరిశుభ్రత, సాధారణ శుభ్రత వంటి అంశాలపై తరచుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.
- ఉపాధ్యాయులు మరియు వార్డెన్లు విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలి.

6. **వసతి గృహ ఆరోగ్య భద్రత:**

- వసతి గృహ వార్డెన్లు అనారోగ్య విద్యార్థులకు తక్షణ వైద్యసేవలు అందించాలి. అవసరమైనప్పుడు వేరుగా ఉంచే ఏర్పాట్లు (isolation) చేయాలి.
- సిక్ రూమ్ తప్పనిసరిగా అన్నీ వసతి గృహాలలో ఏర్పాటు చేయాలి
- పై అధికారులకు వెంటనే తెలియజేయాలి .

7. **పర్యవేక్షణ:**

- పాఠశాలలు/వసతి గృహాలలో శుభ్రత రిజిస్టర్ నిర్వహించాలి.
- ఉపాధ్యాయులు అందరూ దీనికి బాధ్యత వహించేలా చూడాలి
- MEOలు, క్లస్టర్ హెచ్ఎంలు, వసతి గృహ అధికారులు పర్యవేక్షణలో దీనిని పరిశీలించాలి.

పైన తెలిపిన మార్గదర్శకాలను అన్ని ప్రధానోపాధ్యాయులు మరియు వార్డెన్లు తప్పనిసరిగా పాటించాలి. విరుద్ధంగా వ్యవహరిస్తే తీవ్రంగా పరిగణించబడును.

జిల్లా విద్యాశాఖాధికారి,
4/10/25
పార్వతీపురం మన్యం జిల్లా

ఇందు కాపీ :

జిల్లా కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ గారు, పార్వతీపురం మన్యం జిల్లా – గౌరవార్థం.